ప్రజాశక్తి

గురువారం 26 డిసెంబర్ 2024 5

శ్రీ సత్యసాయి



పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో శాంతక్లాజ్ వేషధారణలో చిన్నారులు

క్రీస్తుస్మరణ..!

◆ జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు

◆ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

◆ శాంతిసందేశం విన్పించిన పాస్టర్లు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

కరుణామయుడైన ఏసు క్రీస్తు బాలయేసుగా భూమిపై అవతరించిన వేళ క్రీస్తుస్మరణ మారుమోగింది. చర్చిల్లో స్టార్లు కాంతులీనాయి. క్రిస్టయన్లు ప్రత్యేక ప్రార్థనలతో మురిసిపోయాయి. జిల్లా అంతటా క్రిస్మస్ శోభ సంతరించుకుంది. మంగళవారం రాత్రి నుంచే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభం అయ్యాయి. బుధవారం మధ్యాహ్నం వరకు కొనసాగాయి. క్రిస్టియన్లు నూతన దుస్తులు ధరించి హ్యాపీ క్రిస్మస్.. మెర్రీ క్రిస్మస్ అంటూ పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బిషప్‌లు, ఫాదర్లు, పాస్టర్లు, శాంతిసందేశం వినిపించారు. ఏసు మార్గంలో నడవాలని సూచించారు. చాలా చర్చిల్లో సేవా కార్యక్రమాలను చేపట్టారు. జిల్లా కేంద్రలోని సప్తగిరి సర్కిల్‌లోని సిఎస్ఐ చర్చి, అరవిందనగర్‌లోని ఎస్ఐసియు చర్చి, నాయక్ నగర్‌లోని అగాపే కల్వరి చర్చి, రామచంద్ర నగర్‌లోని మేరీ చర్చిలు క్రిస్టియన్లతో కిటకిటలాడాయి. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు చర్చిల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రీన్‌టెక్ ఆర్‌ఎంసి ప్లాంట్ వద్ద పోలీసుల గస్తీ

ముదురుతున్న వివాదం..!

◆ గ్రీన్ టెక్ ఆర్‌ఎంసి ప్లాంట్ వద్ద ఉద్రిక్తత

◆ రక్షణ కోరుతూ 100కు మేనేజర్ ఫోన్

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండ సమీపంలోని ఆర్‌ఎంసి ప్లాంట్ విషయంలో ప్రజా ప్రతినిధుల మధ్య కోల్డ్ వార్ జరుగుతుంది. వారం రోజుల క్రితం గ్రీన్ టెక్ ఆర్‌ఎంసి ప్లాంట్‌కు సంబంధించిన మూడు టిప్పర్లను అధిక బరువుతో వెళ్నాయని కారణంతో అధికారులు సీజ్ చేసి అపరాధ రుసుం విధించారు. ఈ విషయంలో ఇద్దరు ముఖ్య ప్రజా ప్రతినిధులు మధ్య వివాదం ముదురుతోంది. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి కంకర టిప్పర్లు గ్రీన్‌టెక్ ఆర్‌ఎంసి ప్లాంట్‌కు వస్తోంది. ఈ విషయంపై కొందరు గ్రీన్‌టెక్ ఆర్‌ఎంసి పరిశ్రమ వద్ద అడ్డగించే ప్రయత్నం చేస్తున్నారని, రాత్రిళ్లు పరిశ్రమ ప్రధాన గేటుకు అడ్డుగా మంచాలు వేసుకుని టిప్పర్లను రాకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆ పరిశ్రమ మేనేజర్ అశోక్ 100కు సమాచారం అందించారు. తమ వాహనాలను ధ్వంసం చేసేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని ఆయన తెలిపారు. దీనిపై స్పందించిన కియా ఇండస్ట్రియల్ ఇన్‌ఛార్జి ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు గ్రీన్ టెక్ పరిశ్రమ వద్ద రక్షణ చర్యలు చేపట్టారు. పరిశ్రమ చుట్టుపక్కల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులను బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైసిపి వారనే అడ్డగింత..?

వైసిపికి చెందిన టిప్పర్ల ద్వారా గ్రీన్‌టెక్ పరిశ్రమకు కంకర తరలిస్తున్నారని కొందరు అధికారపార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. స్థానిక తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో ఆ టిప్పర్లను అడ్డుకుంటున్నారని చెప్పుకొస్తున్నారు. నిబంధనలో మేరకే టిప్పర్ల ద్వారా కంకర పరిశ్రమకు తీసుకొస్తున్నామని ఇలా అడ్డగించి భయభ్రాంతులకు గురి చేయడం సబబు కాదని ఆ పరిశ్రమ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఇద్దరు ప్రజా ప్రతినిధుల మధ్య తలెత్తిన వివాదం ఘర్షణలకు దారితీసే అవకాశం ఉందనే వాదనలు బలంగా విన్పిస్తున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికార పార్టీ పెద్దలు చొరవ చూపాలని స్థానిక నాయకులు కోరుతున్నారు.

రేపు "మట్టి మట్టి" పుస్తక పరిచయ సభ

అనంతపురం కలెక్టరేట్ : ప్రముఖ రైతుకవి దర్భశయనం శ్రీనివాసాచార్య వెలువరించిన "మట్టి మట్టి" వ్యవసాయ కవిత్వ సంపుటి పుస్తక పరిచయ సభ శుక్రవారం జరగనుంది. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని కామర్స్ సెమినార్ హాలులో తెలుగు శాఖ సౌజన్యంతో ఉదయం 10:30 గంటలకు "స్పందన" అనంత కవుల వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖరశాస్త్రి తెలిపారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ అధ్యక్షతన జరిగే ఈ సభలో ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, బండి నారాయణస్వామి గౌరవ అతిథులుగా పాల్గొంటారన్నారు. ప్రముఖ విమర్శకులు తూముచర్ల రాజారామ్ పుస్తకాన్ని విశ్లేషిస్తారన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి - పరిగి

స్థల పరిశీలనలో పాల్గొన్న టిడిపి నాయకులు

మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని స్థానిక టిడిపి నాయకులు బుధవారం పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో టిడిపి కార్యక్రమాలు నిర్వహించాలంటే ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి కార్యక్రమం చేపట్టేవారు. ఈనేపథ్యంలో మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు చేయాలని తలచిన మండల టిడిపి నాయకులకు మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చారు. దీంతో మండల నాయకులు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ, మారుతిప్రసాద్, సోమప్ప, శ్రీనివాస్ రెడ్డి నాగభూషణ, నాగరాజు, కన్నప్ప, చంద్రశేఖర్, శ్రీనివాసులు కంకర శ్రీనివాసులు, చంద్ర ఊటకూరు రామకృష్ణ, పుట్టగొర్లపల్లి రామాంజి, మాజీ సర్పంచులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మానవహక్కుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

మానవహక్కులు వాటి విధులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అంతర్జాతీయ మానవహక్కుల పరిరక్షణ సమితి జోనల్ అధ్యక్షురాలు గొర్తి భారతీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ తాను చేసిన సహాయ సహకారాలు సేవలను గుర్తించి సేవా దృక్పథంతో తనకు జోనల్ అధ్యక్షులుగా నియమించినందుకు సంతోషంగా ఉందన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు. అనంతపురంలోని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో తనకు ఈ సర్టిఫికెట్ అందజేశారన్నారు. తన భర్త గొర్తి సుధాకర్ నాయుడు కూడా తనకు అండగా ఉంటూ సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు.

వాలీబాల్ పోటీల విజేత బుక్కపట్నం జట్టు

ప్రజాశక్తి - బుక్కపట్నం

మండల కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో విజేతగా బుక్కపట్నం జట్టు నిలిచింది. గత రెండు రోజులుగా నిర్వహించిన ఈ పోటీల్లో దాదాపు 40 టీములు పాల్గొన్నాయి. బుధవారం జరిగిన ఫైనల్స్‌లో పుట్టపర్తి, బుక్కపట్నం సర్పంచి జట్లు తలపడగా బుక్కపట్నం సర్పంచి జట్టు విజేతగా నిలచింది. రెండవ స్థానంలో పుట్టపర్తి, మూడవ స్థానంలో కోలార్ టీములు నిలిచాయి. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ.30వేలు, రెండవ స్థానంలో నిలిచిన జట్లుకు రూ.20 వేలు, మూడవ స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 10 వేలను అందజేశారు. క్రీడాకారులకు భోజన వసతిని సర్పంచ్ నాగలక్ష్మిరాజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వాహకులు టోర్నమెంట్‌కు సహకరించిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నాగలక్ష్మి రాజు, రామ్ లక్ష్మణ్, సామకోటి ఆదినారాయణ, వెంకట రాముడు, సుధీర్, మంజు నిర్వాహకులు పాల్గొన్నారు.

వైసిపి మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా రాజం రెడ్డి భాస్కర్ రెడ్డి

ప్రజాశక్తి - బుక్కపట్నం

రాజంరెడ్డి భాస్కర్‌రెడ్డి

సత్యసాయి జిల్లా వైసిపి మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా రాజం రెడ్డి భాస్కర్ రెడ్డిని అధిష్టానం నియమించినట్లు ఆపార్టీ వర్గాలు తెలిపాయి. మండల కేంద్రానికి చెందిన రాచం రెడ్డి భాస్కర్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖలో డిఇఇగా పనిచేస్తూ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. తనకు లభించిన పదవి పట్ల ఆయన మాట్లాడుతూ తన తండ్రి మాజీ ఎమ్మెల్సీ రాచంరెడ్డి వెంక్రట్రాముడు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి మేధావులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, పార్టీ అభ్యున్నతికి పాటుపడతానని చెప్పారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విలువలతో కూడిన విద్యనందించాలి

ప్రజాశక్తి-హిందూపురం

రోజురోజుకి పెరిగిపోతున్న పాశ్చాత్య సంస్కృతి నేపథ్యంలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరం ఆవరణలో దాతల సహకారంతో నిర్మించిన నూతన భవన సముదాయాన్ని బుధవారం ప్రారంభించారు. భవన సముదాయ దాత సామ టెక్నాలజీస్ ఫౌండర్, సీఈఓ కట్టా సురేష్ బాబు, ఆయన సతీమణి రాధా, తల్లి సరోజమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ ఎం శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను నిరోధించడానికి నిరంతరం అప్రమత్తతతో శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా రోడ్లపైకి వచ్చి పెద్ద వాహనాలతో పాటు, ద్విచక్ర వాహనాలు క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్ పత్రాలను పరిశీలించి, లేని వాటికి చలానాలు వేశారు. ద్విచక్ర వాహనం నడిపే వారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. సాయంత్రం గ్రామాలను సందర్శించి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ ఎటువంటి నేరాలు జరుగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ , పట్టణ మండల కేంద్రాలలో నిరంతరం రాత్రివేళల్లో గస్తీ తిరగడం వంటివి నిరంతరం చేస్తున్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టు వేసే విధంగా పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురికి జరినామా విధించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కదిరి టౌన్

జిల్లా ప్రయివేటు పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో తీసుకొచ్చిన 2025 నూతన క్యాలెండర్ ను కదిరి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో బుధవారం విడుదల చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పలవల అనిల్ కుమార్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి , కోశాధికారి వారిధి స్కూల్ జయచంద్ర నాయుడు ,ఉమ్మడి జిల్లాల సిఆర్ఒకోటిరెడ్డి రవిచంద్ర రెడ్డి , కదిరి డివిజన్ ప్రెసిడెంట్ పసుపులేటి సురేష్ కుమార్,మండల విద్యాశాఖ అధికారులు చెన్నకృష్ణ ,ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు, కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ఛార్జీల పెంపు దారుణం : వైసిపి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయం దారుణమని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి అన్నారు. విద్యుత్‌ఛార్జీల విషయంలో ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 27న రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల కేతిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి, చేనేత నాయకుడు కాచర్ల అంజి, తదితరులు నిరసన కార్యక్రమానికి సంబందించిన పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు హామీలు గుప్పించిన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ ఏర్పడి ఏడాది తిరగకుండానే విద్యుత్ ఛార్జీలు పెంచి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. ఇందుకు నిరసనగా పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల విద్యుత్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందమూరి నారాయణరెడ్డి, కేతా లోకేష్, మేడాపురం వెంకటేష్ ,బోయ రమాదేవి, గజ్జల శివ, బలం ఓబులమ్మ, వైసిపి విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, అమర్నాథ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వార్డు ఇన్చార్జులు కత్తి పెద్దన్న, కేశవరెడ్డి, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

సాగు, వ్యవసాయ సమస్యలపై దృష్టి

సిపిఎం 14వ జిల్లా మహాసభల సందర్భంగా ఎన్నికైన ఆ పార్టీ అనంతపురం జిల్లా నూతన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లాలో ప్రధానమైన సమస్యలుగా ఉన్న సాగు,వ్యవసాయంపై దృష్టి సారించి భవిష్యత్తు పోరాటాలకు సమాయత్తం అవనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక గణేనాయక్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సోమ, మంగళవారం రెండు రోజులపాటు అనంతపురంలో జరిగిన సిపిఎం 14వ అనంతపురం జిల్లా మహాసభలో చర్చించిన అంశాలపై పలు విషయాలను వెల్లడించారు. మహాసభ విజయవంతంగా నిర్వహించుకోవడానికి అవసరమైన సహకారం తోడ్పాటు అందించిన వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రెండు రోజుల్లో జరిగిన చర్చల సారాంశాన్ని తెలియజేశారు. మహాసభల వేదికగా గడిచిన మూడేళ్లలో పార్టీ చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించుకున్నట్లు తెలిపారు. అదే సమయంలో రాబోయే మూడేళ్లలో చేపట్టాల్సిన కార్యక్రమాలను రూపొందించినట్టు తెలిపారు. వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉన్న అనంతలో వ్యవసాయం, సాగునీరు ప్రధానమైనవని చెప్పారు. ఈ రెండు రంగాలపై దృష్టి సారించి రాబోయే రోజుల్లో పోరాటాలు రూపొందించాలని మహాసభలో నిర్ణయించినట్టు తెలిపారు. హంద్రీనీవా, తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ వంటి వాటిని ప్రభుత్వాలు పూర్తి చేయడానికి ఒత్తిడి పెంచాల్సి ఉందన్నారు. ఆ దిశగా కొత్త కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ మహాసభలో మొత్తం 11 అంశాలపై తీర్మానాలు చేసినట్టు తెలిపారు.

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాటం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

అనంతపురం జిల్లా అభివృద్ధి కోసం సిపిఎం పోరాటాలు సాగిస్తుందని ఆ పార్టీ నూతన జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప తెలిపారు. కార్యదర్శిగా ఎన్నికైన తరువాత ఆయన మీడియాతో బుధవారం మాట్లాడారు. మహాసభ విజయవంతం చేయడంలో కృషి చేసిన అందరికీ ముందుగా ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాలో ముందుతరం కమ్యూనిస్టులు నెలకొల్పిన పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, వి.రామిరెడ్డి, కృష్ణమూర్తి, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సిపిఎం అనంత జిల్లా కార్యదర్శిగా ఓ.నల్లప్ప

మహాసభల సందర్భంగా సిపిఎం అనంతపురం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఓ.నల్లప్ప, కార్యదర్శివర్గ సభ్యులుగా వి.రాంభూపాల్, సావిత్రి, బాలరంగయ్య, నాగేంద్రకుమార్, బి.శ్రీనివాసులు, ఆర్.రామిరెడ్డి, కృష్ణమూర్తి, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా ఆర్‌వి.నాయుడు, వై.వెంకటనారాయణ, నాగమణి, నిర్మల, శకుంతల, టి.రామాంజినేయులు, బి.మల్లికార్జున, కె.భాస్కర్, అచ్యుత ప్రసాద్, జి.జగన్మోహన్‌రెడ్డి, ఎం.మారుతీ ప్రసాద్, ముర్తుజా, ఓతూరు పరమేష్, సాకె.నాగరాజు, కసాపురం రమేష్, కెస్ఎల్, కో ఆప్షన్‌ను ఎన్నుకున్నారు.

ప్రజాశక్తి www.prajasakti.com

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ధర్మవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎనుముల నరేష్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అమిత్ షా ఫోటోల ప్రతులను కాల్చి వేసిన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సయ్యద్ రోషన్ జమీర్, ధర్మవరం నియోజక వర్గం అధ్యక్షుడు సయ్యద్ దాదాపీర్, ఖాదర్ వలి, నబీ రసూల్, దాదాపీర్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - నంబులపూలకుంట

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు తక్కువ ధరకు ఎరువులు,విత్తనాలు అందించి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని సిపిఎం మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆపార్టీ మండల నాయకులు నాగిరెడ్డి బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. వాతావరణ మార్పుల వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజినేయులు, అంజి, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - కొత్తచెరువు

వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వపు పోటీలను జిల్లా వత్తి విద్య అధికారి లాజర్ ప్రారంభించారు. పోటీల విజేతలకు బహుమతులు అందచేస్తామని సిఎస్‌డిటి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ జయచంద్ర, ప్రధానోపాధ్యాయులు వాణిబాయి, ఉపాధ్యాయులు ఇర్షాద్‌వలి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర ఎస్ఐగా వీరాంజనేయులు

ప్రజాశక్తి - మడకశిర

మడకశిర మండల ఎస్ఐగా కె. వీరాంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వంక పోరంబోకు స్థలంలో లేఅవుట్

ప్రజాశక్తి - తాడిమర్రి

మండల పరిధిలోని చిల్ల కొండయ్య పల్లి గ్రామ సమీపంలో వంకపోరంబోకు స్థలంలో కొందరు స్వార్థపరులు లేఅవుట్ వేసినట్లు సిపిఎం మండల కార్యదర్శి పార్నపల్లి నారాయణ విమర్శించారు. 81 సర్వేనెంబర్‌లో వంక పోరంబోకు రాస్తా శ్మశానం గల భూమిని కొంతమంది ఆక్రమ దారులు ఆక్రమించుకుని లేఅవుట్ వేసి విక్రయాలు జరుపుతున్నారన్నారు. 81 సర్వే నంబర్‌లోని ఆరు లెటర్లలో ఉన్న భూమిని ఆక్రమించి వాటిని విక్రయిస్తున్నారన్నారు. ఈవిషయంపై రెవెన్యూ అధికారులు స్పందించి పరిశీలించి చర్యలు తీసుకోవాలని నాయకులు కోరుతున్నారు.

In the Court of the Senior Civil Judge : Hindupuram

S.O.P.6/2023

Between:
R.Vపద్మ ప్రియ ...Petitioner
V/s
Nil ...Respondent

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా ఈ కేసులో Petitioner అయిన శ్రీమతి R.Vపద్మప్రియ అను ఆమె పై తెలిపిన గౌరవ న్యాయస్థానం నందు Succession Certificate కొరకు పై కేసును దాఖలు చేసినది. కనుక పై కేసులో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పై తెలిపిన కోర్టు నందు 03-01-2025 తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయముగా గాని లేక వకీలు ద్వారా గాని అభ్యంతరములు తెలియచేయవచ్చును. అని ఇందుమూలముగా తెలియచేయడమైనది. కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది: 3-1-2025

K.సుదర్శన్ M.A., B.L.
Advocate for Petitioner,
Hindupuram

IN THE COURT OF THE IIIrd Addl. Junior Civil Judge (Excise Court) Ananthapuramu

O.S.No.183/2017

Between:
N.Ishak ...Plaintiff
V/s
1.N.Ismail (Died by LR's Muntaj)
2.Muntaj ...Defendants

NOTICE TO DEFENDANT No.2

To
Muntaj, D/o.Late N.Ismail,
D.No.6 214, Near R.T.C Bus Stand,
Chitravathi, Road, Putta parthi,
Sri Satya Sai District.

పై నెంబరు దావాలో Defendant No.2 అయిన మీ హాజరు నిమిత్తం 02-01-2025 తేదీ ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వయముగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకైన అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మైకేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Court Order)

యం.జాబెర్
అడ్వకేట్, అనంతపురము.
సెల్: 9849650879

యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఆహ్వానపత్రికలు విడుదల చేస్తున్న నాయకులు

కాకినాడ లో జనవరి 5, 6, 7,8 తేదీలలో నిర్వహించే యుటిఎఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలకు సంబందించిన ఆహ్వాన పత్రికలను బుధవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో విడుదల చేశారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి, డి .శ్రీనివాసులు స్థానిక నాయకులతో కలసి వీటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యుటిఎఫ్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తరపున ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు కొనసాగాయన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎంఇఒ చెన్నకృష్ణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వైవి .సుబ్బారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, ఆజం భాష, సునీల్ కుమార్, కదిరి జోన్ నాయకులు భార్గవ్, రవివర్ధన్ రెడ్డి ,రమణా నాయక్, ఖాజా మొహద్దీన్, జయశంకర, రమేష్, హనీఫ్ ఖాన్, రాంప్రసాద్ నాయక్,ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం నిర్మిస్తాం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కదిరి టౌన్

బలిజ సామాజికవర్గం వారికి గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు కమ్యూనిటీ భవనం నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. శ్రీకృష్ణదేవరాయల పట్టణ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2025 నూతన క్యాలెండర్‌ను బుధవారం పట్టణంలో విడుదల చేశారు. జనసేన పార్టీ ఇన్‌ఛార్జి భైరవప్రసాద్, బ్లూమూన్ కాలేజ్ చైర్మన్ మంచి శివశంకర్‌తో కలసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలోని బలిజలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కునక పుల్లయ్య, సంఘం అధ్యక్షులు కార్యదర్శులు, , బలిజ సంఘం ప్రముఖులు , బలిజలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

గుడిబండలో చిరుత, ఎలుగుబంట్ల సంచారం

పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు

ప్రజాశక్తి - గుడిబండ

గుడిబండ కొండలో చిరుతపులులు ఎలుగుబంట్లు స్థావరాలు ఏర్పరచుకొని జనావాసాల్లో సంచరిస్తున్నాయి. దీంతో చుట్టపక్కల పొలాల రైతులు, గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సాయంత్రం 6 గంటలు దాటితే చాలు గుడిబండ కొండ చుట్టుపక్కల ఉన్న ప్రజలు, మహిళలు, యువకులు, వృద్ధులు ప్రాణాల్ని అరచేతిలో పట్టుకొని గడుపాల్సిన పరిస్థితిని నెలకొంది. దాదాపు7, 8 సంవత్సరాల నుంచి గుడిబండ కొండలో ఎలుగుబంట్లు, చిరుత పులులు స్థావరాలు ఏర్పరచుకొని పగలంతా కొండ గుహల్లో ఉంటూ సాయంత్రం 6 గంటల దాటిన తర్వాత గ్రామాలపై చొరబడుతున్నాయి. ఇంటి ముందు కట్టేసిన ఆవు దూడల్ని, మేకల్ని, గొర్రెల్ని చంపి తింటున్నాయి. దీంతో గుడిబండ చుట్టుపక్కల ఉన్న ప్రజలు రైతులు ఏ సమయంలో ఏం జరుగుతుందోనని భయాందోళన గురవుతున్నారు. ఈ విషయమై పలువురు గ్రామస్తులు ఇక్కడ జరుగుతున్న సంఘటన గురించి ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం కన్పించలేదని స్థానికులు వాపోతున్నారు. చిరుత పగలంతా కొండలోనీ గుహలో ఉంటూ సాయంత్రం 6 దాటిన తర్వాత బయటికి వచ్చి చుట్టుపక్కల ప్రజలకు తరచూ తారసపడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్నిగుడిబండ గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే గాక ప్రజల్ని దబాయిస్తున్నారనిపలువురు మహిళలు ఆరోపిస్తున్నారు. రాత్రి 9 గంటలు దాటిన తర్వాత ఎలుగుబంట్లు కొండపై నుంచి దిగి ఎస్సీ కాలనీ, వడ్డహట్టి, గొల్ల కాలనీల్లో దర్జాగా తిరుగుతుంతాయని వాపోయారు. దీంతో రాత్రి 9 దాటితే తలుపులు వేసుకొని ఇంటిలోనే ఉంటూ తమ పనులు చేసుకుంటూ బయటికి రాకుండా జాగ్రత్త పడుతున్నామని స్థానికులు తెలిపారు. ఇటీవల మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో రైతు ఇంటి బయట వరండాలో కట్టేసిన దూడను చిరుత పులి చంపి రక్తం తాగి దూడను పడేసి వెళ్లినట్లు ఆ గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. రెండు రోజుల క్రితం మండల పరిధిలోని కరికెర గ్రామంలో రైతు ఇంటి ఆవరణంలో కట్టేసిన దూడపై దాడి చేసి దూడను చంపేసినట్లు గ్రామస్తులు చెప్పారు. ఇన్ని జరుగుతున్న సంబంధిత ఫారెస్ట్ అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని ఆయా గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఫారెస్ట్ ఉన్నతాధికారులు స్పందించి గుడిబండ కొండ గుహలో ఉన్న చిరుతపులులను, ఎలుగుబండ్లను పట్టుకుని దట్టమైన అడవుల్లో వదలాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-హిందూపురం

గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పట్టణంలోని మహాత్మా గాంధి మున్సిపల్ హై స్కూల్ (ఎంజిఎం) ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. పాఠశాలలో 1979-80 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు 46 ఏళ్ల తర్వాత అదే పాఠశాలలో కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులు అక్బర్ షరీఫ్, నారాయణ శెట్టిని ఈసందర్భంగా సన్మానించారు. మిత్రులందరు కలిసి మధ్యాహ్నం వరకు పాఠశాలలో ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు వేణు గోపాల్, నారాయణ మూర్తి, తిమ్మయ్య, మల్లికార్జున, వై.సి ప్రభాకర్, ఎస్ ఎల్ వి వేణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైసిపి ఐటి వింగ్ జిల్లా అధ్యక్షుడిగా దాదిరెడ్డి గంగిరెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

వైసిపి ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడిగా దాదిరెడ్డి గంగిరెడ్డి నియమితులయ్యారు. నల్లమాడ మండలం గోపేపల్లికి చెందిన గంగిరెడ్డి బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యుడు నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి ఉద్యోగులను వైసిపి మద్దతుదారులుగా తయారు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు ఉషాశ్రీ చరణ్‌కు, మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి, అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమాడకు చెందిన ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

పండుగలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - బత్తలపల్లి

పండుగల నిర్వహణ, ప్రాముఖ్యత గురించి చిన్ననాటి నుండే పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కలిగించడానికి ఉపాధ్యాయులు వినూత్నంగా శ్రీకారం చుట్టారు. బుధవారం 'ది ఐ స్కూలు'లో ఉపాధ్యాయులు పండుగల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కులాలు మతాలకు అతీతంగా పిల్లలచే ఆయా పండుగలు నిర్వహింపజేశారు..ఈ సందర్భంగా ది ఐ స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మి మాట్లాడుతూ టెక్నాలజీ పెరగడం వల్ల పండుగలు నిర్వహణ, ప్రాముఖ్యత తెలియకుండా పోతోందని అన్నారు. భావితరాలకు పండుగల ప్రాముఖ్యత తెలియాల్సివుందన్నారు. విద్యార్థి దశలో వారికి అవగాహన కల్పిస్తే రాబోవు రోజులలో పర్వదినాలను మరవకుండా నిర్వహిస్తారనే ఉద్దేశంతో మతాలకు అతీతంగా ప్రతి పండుగను తమ పాఠశాలలో విద్యార్థులచే చేయిస్తూ వాటి ప్రాముఖ్యతను వివరిస్తున్నట్టు తెలిపారు. పాఠశాల యాజమాన్యం వినూత్నంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

లక్ష్యాన్ని పూర్తి చేద్దాం

ప్రజాశక్తి - రొద్దం

సభ్యత్వ నమోదులో పార్టీ ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు వారు బుధవారం స్థానిక ఎంపిపి పాఠశాల ఆవరణంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రొద్దం గ్రామపంచాయతీ పరిధిలోని మొత్తం ఓటర్లు 8386 గాను 50శాతం సభ్యత్వాలు పూర్తి చేసేందుకు బూత్‌ల వారీగా ఇన్‌ఛార్జులను నియమించారు. ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయుటకు కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి మంజునాథ్, పెద్ద గువ్వలపల్లి హరీష్, నీరుగంటి వీరాంజనేయులు, ఉమా శంకర్, రొద్దం డీలర్ల సంఘం అధ్యక్షులు పైగేరి సిద్దన్న, ఎన్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు

రక్తదానంతో ప్రాణదానం : యుటిఎఫ్

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం చేయొచ్చని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ధర్మవరం జోన్, ఆత్మీయ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానం ఆవశ్యకత గురించి వివరించే కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యుటిఎఫ్ ధర్మవరం జోన్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, , సకల చంద్రశేఖర్, సాయి గణేష్, గడ్డం రామ్మోహన్, హరిశంకర్, వెంకట కిషోర్, ఆత్మీయ ట్రస్ట్ సభ్యులు జశ్వంత్, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

నేరాలు ఘోరాలు

ఆటోను ఢీకొన్న బస్సు

ప్రజాశక్తి మడకశిర

పట్టణంలోని మారుతి నగర్ శ్రీ అభయంజినేయ స్వామి దేవాలయం ఎదుట కెఎస్‌ఆర్‌టిసి బస్సు అదుపుతప్పి ఆటోను, ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. బస్సు డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో ' బస్సు అదుపుతప్పి ఆటోను. ద్విచక్ర వాహనం ఢీకొంది. మండల పరిధిలోని కూడనహళ్లి గ్రామానికి చెందిన నారాయణప్ప వ్యక్తి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా బస్సు ఢీకొనడంతో గాయపడ్డాడు. క్షతగాత్రుడిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడ్డ బస్సు డ్రైవర్‌ను కూడా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నారాయణప్పను మెరుగైన చికిత్స నిమిత్తం హిందూపురం తీసుకెళ్లారు.

వాటర్ ప్లాంట్‌లోకి దూసుకెళ్లిన లారీ.. యువకుడు మృతి

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని తొండపాడు గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌లోకి బుధవా రం రాత్రి లారీ దూసుకెళ్లడంతో ఓ యువకుడు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ కె.సురేష్ తెలిపిన వివరాలు... మండలంలోని యంగన్నపల్లి గ్రామానికి చెందిన భాస్కర్, లక్ష్మణ్ భవన నిర్మాణ కార్మికులుగా పని చేస్తూ జీవనం సాగించేవారు. ఆ క్రమంలో తొండపాడు గ్రామంలో వాటర్ ప్లాంట్ పక్కన నూతన గృహ నిర్మాణ పనులకు వెళ్లారు. గుత్తి వైపు నుంచి తాడిపత్రి వైపు వెళ్తున్న ఓ లారీ అతి వేగంగా వచ్చి రోడ్డు పక్కన ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌లోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో భాస్కర్, లక్ష్మణ్ నీళ్ల తాగి అక్కడే నిల్చొని ఉండగా లారీ వారిపై నుంచి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో భాస్కర్ మృతి చెందగా లక్ష్మణ్ తీవ్రంగా గాయపడ్డాడు. లారీ ప్లాంట్లోకి దూసుకెళ్లడంతో ఇంజిన్ ఆయిల్ లీకై మంటలు చెలరేగాయి. దీంతో డ్రైవర్, క్లీనర్ లారీలో నుంచి దూకి నీటితో మంటలను ఆర్పి పారిపోయారు. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ కె.సురేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోలీసులు లారీ డ్రైవర్, క్లీనర్ కోసం గాలింపుచర్యలు చేపట్టారు. లారీ డ్రైవర్, క్లీనర్ మద్యం మత్తులో ఉండడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

విద్యుదాఘాతంతో యువకుడు...

ప్రజాశక్తి-రాయదుర్గం

గుమ్మగట్ట మండలంలోని జె.వెంకటంపల్లి గ్రామానికి చెందిన యువకుడు అభిలాష్ బుధవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. కొత్తగా నిర్మిస్తున్న ఇంటికి క్యూరింగ్ చేసేందుకు విద్యుత్ మోటార్‌ను వేసి నీటిని వదులుతుండగా అకస్మాత్తుగా షాక్‌కు గురయ్యాడు. దీంతో అతడి తండ్రి శివయ్య హుటాహుటిన అభిలాష్‌ను ఆటోలో రాయదుర్గం తీసుకొస్తుండగా బిటిపి రోడ్డులో రైల్వే గేటు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ హనుమంతరాయుడు, శివ య్య, ప్రయాణికుడు వన్నూరుస్వామి తీవ్రంగా గాయపడ్డారు. దీంత వారిని మరో ఆటోలో రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు అభిలాష్ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. గాయపడిన వారికి చికిత్స చేస్తున్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న లారీ.. వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-బెళుగుప్ప

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో సద్దాం హుస్సేన్ తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం మండలంలోని హనుమిరెడ్డిపల్లి బ్రహ్మయ్య గుడి సమీపంలో చోటు చేసుకుంది.. ఎస్ఐ శివ తెలిపిన వివరాలు.. సద్దాం హుస్సేన్ బైక్‌పై కళ్యాణదుర్గం నుంచి అనంతపురం వెళ్తుండగా హనుమిరెడ్డిపల్లి సమీపంలో బీహార్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ పులేంద్ర అతివేగంతో వచ్చి ఢీకొన్నాడు. దీంతో సద్దాం హుస్సేన్ తలకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన 108 సాయంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇమామ్ హుస్సేన్ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

విద్యార్థినిపై కుక్కల దాడి

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని నమాజ్ కట్ట వీధిలో బుధవారం కుక్కల దాడిలో ఓ విద్యార్థిని తీవ్రంగా గాయపడింది. ఐదో తరగతి చదువుతున్న హేమాంజలి ఇంటి బయట ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేయగా తీవ్రంగా గాయపడడంతో పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా మున్సిపాలిటీ పరిధిలో కుక్కల బెడద అధికమైందని, వాటిని అరికట్టడంలో అధికారులు విఫలమ య్యారని పట్టణ ప్రజలు వాపోతున్నారు. చిన్నారులు, వృద్ధులు ఇంటి నుంచి బయటికి రావాలంటే భయాందోళనలకు గురవుతున్నారని, కుక్కల బెడదను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల పరిధిలోని గోడ్డు వెలగల పంచాయతీలోని నీరుకుట్లపల్లికి చెందిన రైతు శంకర్ (55) విద్యుత్‌షాక్‌తో మృతిచెందినట్లు ఎఎస్ఐ రంగ తెలిపారు. ఈ మేరకు రైతు శంకర్ రోజువారీ చర్యల్లో భాగంగా బుధవారం తన సొంతపొలంలో వరిపంటకు నీరు వదిలేందుకు వెళ్లాడు. బోరు మోటర్‌ను ఆన్‌చేసే సమయంలో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బాధితుడికి పరామర్శ

ప్రజాశక్తి - పరిగి

మండలంలోని విట్టపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త అనంతరాజు అనారోగ్యంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మండల నాయకులు బుధవారం అనంతపురం ఆస్పత్రిలో ఆయనను పరామర్శించారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సవితమ్మ ద్వారా డాక్టర్లకు ఫోన్ ద్వారా సూచించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విట్టపల్లి నాగరాజు, నాగభూషణ, మహేష్, పాల్యం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి - ఓబుళదేవరచెరువు

మండల పరిధిలోని చౌడం పల్లి గ్రా ఏకల్ పాఠశాలలో మాతాజీ బండి కవిత ఆధ్వర్యంలో విద్యార్థినులకు నోటుపుస్తకాలు, పెన్నులు అందజేశారు. ముఖ్య అతిథులుగా బి. సహదేవుడు చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, బండి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కదిరిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట, తదితరులు

పెనుకొండలో చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ కె. గోపీనాథ్

ప్రజాశక్తి విలేకరులు

సత్యసాయి జిల్లా వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నంబులపూలకుంట మండల పరిధిలోని తూర్పు నడింపల్లి ,బందారుచెట్లపల్లి,వెలిచాలామాల ,ఎన్ పి కుంట గ్రామాలలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొత్తచెరువు మండల వ్యాప్తంగా క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మండల పరిధిలోని మామిళ్ళకుంట క్రాస్ లోని మటనాత ప్రార్థన మందిరంలో ఫాదర్ సురేష్ డేవిడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఓడిసిలోని సి అండ్ ఐ జి మిషన్ చర్చితో పాటు పలు చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ విశిష్టతను పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఎంజి జయనందం వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చి కార్యదర్శి దార్ల రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి కె.బాలరాజు, సంఘ సభ్యులు ఎం.యు.వినయ్ కుమార్, టిఎం భారతి, సునీల్ కుమార్, ఎం యు రఘు కుమార్, టి ఎం రాజకుమారి, ప్రభు కుమార్, ఎస్తేర్, ప్రభాకర్, రాజశేఖర్, ఆశీర్వాదమ్మ, తదితరులు పాల్గొన్నారు. ధర్మవరం పట్టణం 30 వ వార్డు దుర్గానగర్‌లో వున్న ఎల్ ఈ ఏఫ్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహజంచారు. పాస్టర్ డి మేషక్ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సదాశివ, మండల చెన్నప్ప, దుర్గేష్, ఖాసీమ్, రమణ, నరసింహులు, శ్రీనివాసులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని గాంధీనగర్ లో టిడిపి పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జి మహేష్ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి విజయ్ సారథి, పూల రామకృష్ణ, భాస్కర్ చౌదరి, ఏగినాటి రమణ, రాఘవ రెడ్డి మల్లెని పల్లి చంద్ర, అమర సుధాకర్, వాల్మీకి అశోక్, నారా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.బత్తలపల్లి మండలంలోని అన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రంలోని చర్చి ఆఫ్ క్రిస్తో పాలారాజన్, ఎస్ఈఎఫ్ చర్చిలో ఫౌల్, భక్తిసింగ్ చర్చిలో చంద్రరాజ్, ఇమానుయల్ చర్చిలో సుదర్శన్, బేతనీయ ప్రార్థనామందరంలో ప్రతాప్, రివైవాల్ చర్చిలో రూపాసుహాసిణి, ఇందిరమ్మ కాలనీలో డేనియల్. విజయ్ కుమార్ పాస్టర్లు ప్రత్యేక పార్థనలు జరిపారు. నల్లచెరువు మండల పరిధిలోని సిఎస్ఐ చర్చిలో బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించినట్లు పాస్టర్ జి జాషువా నాయక్ తెలిపారు ఈసందర్భంగా 300 మందికి అన్నదానం చేసినట్లు ఆయన తెలిపారు. పెనుకొండలో పేద పిల్లలు చదువుకుంటున్న జిప్సీ హాస్టల్ ల్లో బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. హాస్టల్ నిర్వహకులు భీమ్లా నాయక్ దంపతుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు చేపట్టారు. విద్యార్థులు, తల్లిదండ్రుల కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా త్రిపుర రిసార్ట్స్ యజమాని డాక్టర్ కె. గోపీనాథ్ హాజరయ్యారు. విద్యార్థుల తల్లులు 40 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా గోపీనాథ్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు పాల్గొన్నారు. గాండ్లపెంట మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు పాస్టర్లు నిర్వహించారు. ప్రశాంతి నిలయంలో గత నాలుగు రోజులుగా ప్రత్యేక అలంకరణల మధ్య సాయి కుల్వంత్ హాలులో సెమీ క్రిస్మస్ వేడుకలు కొనసాగాయి. దేశ విదేశాల నుంచి ఎంతోమంది ప్రశాంతి నిలయానికి చేరుకున్నారు. బుధవారం సాయి కులవంత్ హాలులో ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా దేశాల పద్ధతులలో ఆచారాలతో ఈ వేడుకలు జరుపుకున్నారు. ఏటా ప్రశాంత్ నిలయంలో ఈ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కదిరి పట్టణంలోని టవర్ క్లాక్ కూడలిలో ఉన్న చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . క్రిస్మస్ వేడుకలులో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.